
2లో..

## గీత దాటితే లోపలికే..

- సంతోషాల నడుమ వేడుకలు
- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా


# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 94
పేజీలు : 08 | వెల: రూ.5/-
సోమవారం
డిసెంబర్ 30, 2024
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net


# గొట్టంగాళ్లపై ఆరా




వివరాలు 2లో..

'గొట్టంగాళ్ల'పై పోలీసులు, నిఘా వర్గాలు ఆరా తీస్తున్నాయి. సెటిల్ మెంట్ల పేరుతో వసూళ్లకు పాల్పడడాన్ని వారు సీరియస్ గా తీసుకుంటున్నారు. ఒక భూమి విషయంలో నగరంలోని ప్రముఖ వస్త్ర వ్యాపారితో నిస్సిగ్గుగా కొందరు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు అన్నీ మేమే చూసుకుంటామంటూ డీల్ కుదుర్చుకోవడం సంచలనంగా మారింది. ఇందుకుగాను అడ్వాన్స్ గా కొంత వసూలు చేసిన విషయం వైరల్ గా మారడంతో సదరు జర్నలిస్టులు ఆత్మ రక్షణలో పడ్డట్లు సమాచారం. అయితే కార్మిక భవన్ విషయంలో తమను అప్రతిష్ఠపాలు చేసిన గొట్టంగాళ్లపై కొండా మురళి సైతం ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. అదే విధంగా కాసం నమఃశివాయకు కూడా చురకలు అంటించినట్లు ప్రచారం సాగుతోంది. గతంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో అంటకాగి దందాలకు పాల్పడిన కొందరు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులే నేడు కాంగ్రెస్ నేతల అడుగులకు మడుగులొత్తుతూ తమ సెటిల్ మెంట్ల దందాకు అడ్డులేకుండా చూసుకుంటున్నారు. జర్నలిస్టుల పక్షపాతులం అంటూ శ్రీరంగ నీతులు వల్లించే వారే అడ్డదారులు తొక్కడంపై జర్నలిస్ట్ లోకం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. పాత్రికేయుల పరువు తీస్తున్నారంటూ మండిపడుతున్నారు

- వరంగల్ వాయిస్, వరంగల్ ప్రతినిధి

**'వైర్లోని' బాగోతాలు త్వరలో..**




- వివరాలు సేకరిస్తున్న నిఘా వర్గాలు
- సెటిల్ మెంట్లపై పోలీసుల సీరియస్
- తన పేరు చెడగొడుతున్నారంటూ కేఎం ఆగ్రహం
- కాసం నమఃశివాయకు చురకలు
- ఏ ఎండకు ఆ గొడుగు పడుతున్న ఆ ఆరుగురు
- అప్పుడు బీఆర్ఎస్.. ఇప్పుడు కాంగ్రెస్ తో అలాయ్ బలాయ్..
- పరువు తీస్తున్నారంటూ పాత్రికేయుల మండిపాటు


7లో..

## సేవా స్ఫూర్తి.. గొట్టిముక్కుల సదానందం

- ఆయన ప్రస్థానం ఆదర్శనీయం
- తహసీల్దారుగా విశిష్ట సేవలు
- ఉద్యోగ విరమణ సందర్భంగా ప్రత్యేక కథనం


8లో..

## వారిది నయవంచన.. వీరిది అసమర్థత

- బీఆర్ఎస్, కాంగ్రెస్ మాయల మరాఠీలు
- చారిత్రక ఓరుగల్లులో బస్టాండ్ ఎక్కడ
- ప్రభుత్వాన్ని నిలదీసిన బీజేపీ అధ్యక్షుడు గంట రవికుమార్


2లో..

## ప్రజా సమస్యలపై గళమెత్తండి

- కౌన్సిల్ వేదికగా పోరాడండి
- మాజీ చీఫ్ విప్ దాస్యం, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని


8లో..

## ప్రజావాణిలో 122 అర్జీలు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- ఇందిరమ్మ ఇళ్ల సర్వే పురోగతిపై సమీక్ష